# కవులు - కావ్యాలు, రచనలు - రచయితలు

301. తాళ్లపాక పెదతిరుమలాచార్యుని బిరుదులు?

జ. వేదాంతాచార్య, కవితార్కిక కేసరి, శరణాగతవజ్రపంజర

302. 'అష్టభాషాదండకం' రచయిత?

జ. చినతిరుమలయ్య

303. 'అష్టభాషా కవి చక్రవర్తి' అనే బిరుదున్న కవి?

జ. చిన తిరుమలయ్య

304. తాళ్లపాక తిరువెంగళనాథుడు రచించిన ద్విపదకావ్యాలు?

జ. అష్టమహిషీ కల్యాణం, పరమయోగి విలాసం, ఉషా కల్యాణం

305. 'కావ్యాలంకార చూడామణి' అనే అలంకారశాస్త్ర రచయిత?

జ. విన్నకోట పెద్దన

306. 'కావ్యాలంకార చూడామణి' అనే గ్రంథంలోని భాగాల పేర్లు?

జ. ఉల్లాసములు

307. 'రుక్మాంగద చరిత్ర'ని రచించిన కవి?

జ. ప్రౌఢకవి మల్లన

308. సంస్కృతంలోని పరాశరుని విష్ణు పురాణాన్ని ఆంధ్రీకరించింది?

జ. వెన్నెలకంటి సూరన

309. కావ్య రచనకు సంబంధించిన అన్ని విషయాలను వివరించే తెలుగు లక్షణ గ్రంథం?

జ. కావ్యాలంకార చూడామణి

310. జాతి గుర్రాల లక్షణాలను విశదపరిచే 'హయలక్షణ విలాసం' అనే శాస్త్ర గ్రంథ రచయిత ?

జ. మనుమంచి భట్టు

311. శ్రీకృష్ణదేవరాయల బిరుదులు?

జ. సాహితీ సమరాంగణ సార్వభౌముడు, ఆంధ్రభోజుడు, మూరురాయర గండ

312. శ్రీకృష్ణదేవరాయల సభా భవనం పేరు?

జ. భువనవిజయం

313. శ్రీకృష్ణదేవరాయల సభాభవనంలోని కవులకు ఏమని పేరు?

జ. అష్టదిగ్గజాలు

14. 'వీరభద్ర విజయం' అనే సంస్కృత డిండిమను రచించిన కవి?

జ. కుమారడిండిమ కవిసార్వభౌముడు

315. కుమారడిండిమ కవిసార్వభౌముని బిరుదు?

జ. కవిరాజు

316. భానుదత్తుడి రచన?

జ. రసపారిజాతం

317. వాల్మీకి రామాయణానికి లఘు-గురు టీకాలను రాసిన కవి?

జ. ఈశ్వర దీక్షితులు

318. కృష్ణరాయలకు అంకితం ఇచ్చిన ''సంగీత సూర్యోదయం'' అనే కావ్యాన్ని రచించింది?

జ. బండారు లక్ష్మీనారాయణ

319. నరహరిచాటు విఠలనాథునికి ఉన్న బిరుదు?

జ. కుమార వాల్మీకి

320. శ్రీకృష్ణదేవరాయలకు స్వప్నంలో కనిపించి 'ఆముక్తమాల్యద'ను రచించినమని ఆదేశించింది?

జ. శ్రీకాకుళాంధ్ర విష్ణువు

321. ఆముక్తమాల్యదను శ్రీకృష్ణదేవరాయలు ఏ దేవుని స్తుతితో ప్రారంభించాడు?

జ. శ్రీకాకుళాంధ్రవిష్ణువు

322. ఆముక్తమాల్యదకు మరోపేరు?

జ. విష్ణుచిత్తీయం

323. 'జయజయదానవదారణకారణ' అనే పద్యం ఏ కావ్యాల్లో ఉంది?

జ. ఆముక్తమాల్యద, మనుచరిత్ర

324. 'ఆముక్తమాల్యద'ను ఏకవి రచించి శ్రీకృష్ణదేవరాయల పేరు పెట్టాడని విమర్శకుల అభిప్రాయం?

జ. అల్లసాని పెద్దన

325. 'ఆముక్తమాల్యద'కు టీకా రాసిన కవి?

జ. గుడిపాటి వేంకటకవి

326. కృష్ణరాయలను 'కవితా ప్రావీణ్యఫణీశ' అని పేర్కొన్నకవి?

జ. ధూర్జటి

327. శ్రీకృష్ణదేవరాయలు రచించిన సంస్కృత రచనల్లో లభ్యమవుతున్నది ?

జ. జాంబవతీ పరిణయం

328. 'మారీచీ పరిణయం' అనే కావ్యాన్ని రచించిన కృష్ణరాయల కుమార్తె?

జ. మోహనాంగి

329. దేశబాషలందు తెలుగు లెస్స అని పేర్కొన్నది?

జ. శ్రీకృష్ణదేవరాయలు

330. శ్రీకృష్ణదేవరాయలు అష్టదిగ్గజకవులకు సర్వాగ్రహారముగా దానము చేసిన గ్రామం ?

జ. తిప్పలూరు

331. ద్రవిడదేశంలో వైష్ణవమత ప్రవర్తకులైన ఆళ్వారులు ఎంతమంది?

జ. 12 మంది

332. మూలంలో మాలదాసరి కథను వరాహమూర్తి ఎవరికి చెప్పాడు?

జ. భూదేవికి

333. ఖాండిక్యుడు కేశిధ్వజునకు పెదతండ్రియో, పినతండ్రియో అవుతారని ఏ పురాణము చెపుతోంది?

జ. విష్ణుపురాణము

334. కృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజాల్లో అగ్రగణ్యుడు?

జ. అల్లసాని పెద్దన

335. అల్లసానిపెద్దన రచించిన ప్రబంధం?

జ. మనుచరిత్ర

336. స్వారోచిషమనుసంభవం అనే పేరున్న పెద్దన రచన ?

జ. మనుచరిత్ర

337. మను చరిత్రని పెద్దన ఎవరికి అంకితమిచ్చాడు?

జ. శ్రీకృష్ణదేవరాయలకు

338. రాయలు పెద్దనకు దానమిచ్చిన అగ్రహారం ?

జ. కోకటం, తన్నైంపూడి

339. అల్లసాని పెద్దన రచించిన మరో గ్రంథం?

జ. హరికథాసారం

340. హరికథాసారం ఎవరికి అంకితమిచ్చారు?

జ. శఠకోపయతికి

341. మను చరిత్ర ఆధారమైన పురాణం?

జ. మార్కండేయ

342. మనుచరిత్ర ఎన్ని ఆశ్వాసముల ప్రబంధం?

జ. ఆరు

343. మనుచరిత్రలోని ప్రధాన రసం?

జ. శృంగారం

344. అల్లసారి పెద్దనకు ఉన్న బిరుదు ?

జ. ఆంధ్రకవితా పితామహ

345. ఎవరి కవిత్వము జిగిబిగి కలిగింది?

జ. పెద్దన

346. రాయల అష్టదిగ్గజకవుల్లో అరణపు కవిగా పేరుపొందినవాడు ?

జ. నంది తిమ్మన

347. నంది తిమ్మన ఎవరి ఆస్థానం నుంచి రాయల ఆస్థానానికి వచ్చాడు ?

జ. గజపతిరాజు

348. కృష్ణరాయ విజయాన్ని రచించిన కవి?

జ. కుమార ధూర్జటి

349. నంది తిమ్మన రచన?

జ. పారిజాతాపహరణం

350. నంది తిమ్మన పారిజాతాపహరణం ఎన్ని ఆశ్వాసముల ప్రబంధం?

జ. ఐదు

351. నంది తిమ్మన పారిజాతాపహరణాన్ని ఎవరికి అంకితమిచ్చాడు?

జ. కృష్ణదేవరాయలకు

352. పారిజాతాపహరణ కావ్యంలో నాయిక ?

జ. సత్యభామ

353. ఆంధ్ర సాహిత్యలోకమున మృదుమధుర లలిత ప్రబందంగా పేర్కొనదగింది?

జ. పారిజాతాపహరణం

354. ధూర్జటి రచన?

జ. కాళహస్తీశ్వర శతకం, కాళహస్తీశ్వర మహాత్మ్యం

355. స్తుతమతియైన యాంధ్రకవి ధూర్జటి పల్కులకేలగల్గెనీయతులిత మాధురీ మహిమ అని పలికింది?

జ. శ్రీకృష్ణదేవరాయలు

356. రాజుల్మత్తులు వారి సేవ నరకప్రాయంబు అని అన్నది?

జ. ధూర్జటి

357. క్షేత్రమాహాత్మ్య ప్రబంధం?

జ. కాళహస్తీశ్వర మహాత్మ్యం

358. కాళహస్తిలో కాళహస్తీశ్వర లింగాన్ని ప్రతిష్ఠించింది ?

జ. వసిష్ఠుడు

359. గంగానదిని సువర్ణముఖీ నదిగా అవతరింపజేసేందుకు తపస్సు చేసింది?

జ. అగస్త్యుడు

360. 'ఆడంబోవు తీర్థమెదురైన రీతి' ఈ సామెతను ఉపయోగించిన కవి?

జ. ధూర్జటి

361. సాహిత్య శ్రీవర అనేది ఎవరి బిరుదు?

జ. ధూర్జటి

362. తెలుగు సాహిత్యలోకంలో వికటకవిగా ప్రసిద్ధుడైన కవి?

జ. తెనాలి రామకృష్ణుడు

363. తెనాలి రామకృష్ణుని అసలు ఇంటిపేరు ?

జ. గార్లపాటి

364. తెనాలి రామకృష్ణుని రచనలు?

జ. పాండురంగమహాత్మ్యం, ఉద్భటారాధ్య చరిత్ర, ఘటికాచల మాహాత్మ్యం

365. ఉద్భటారాధ్య చరిత్రలో రామకృష్ణుని గురువుగా ఉన్నది?

జ. పాలగుమ్మి ఏలేశ్వరుడు

366. శ్రీకృష్ణ దేవరాయల గురువు ?

జ. తాతాచార్యులు

367. తెనాలి రామకృష్ణునికి ఉన్న బిరుదు ?

జ. కుమార భారతి

368. ఉద్భటారాధ్య చరిత్రని తెనాలి రామకృష్ణుడు ఎవరికి అంకితం ఇచ్చాడు?

జ. ఊర దేచయ్యకు

369. లొల్ల లక్ష్మీధర పండితుని శిష్యుడు?

జ. ఊర దేచయ్య

370. ఉద్భటుని కథ ఏ రచనలో ఉంది?

జ. బసవపురాణం

371. మదాలసుని చరిత్రను పోలిఉన్న శ్రీనాథుని కాశీఖండంలోని కథ ?

జ. గుణనిధికథ

372. వీరశైవులు, దీక్షావిధానం లింగ ధారణం విపులంగా వివరించిన తెనాలిరామకృష్ణుని రచన?

జ. ఉద్భటారాధ్య చరిత్ర

373. తెనాలి రామకృష్ణుని అలభ్య రచన ?

జ. కందర్పకేతు విలాసం, హరిలీలా విలాసం

374. క్షేత్ర మహాత్మ్యములలో మొట్టమొదటి రచన ?

జ. నృసింహపురాణం

375. క్షేత్ర, తీర్థ, దైవ మహాత్మ్యములు చాలా వరకు ఏ పురాణాల నుంచి పుట్టినవి?

జ. బ్రహ్మాండ పురాణం, స్కాంద పురాణం

376. పురాణములు కథకొరకు పుట్టినట్లుండును కానీ స్థలపురాణములు కవికొరకు పుట్టినట్లుండునన్నది?

జ. యస్వీ జోగారావు

377. పాండురంగ మహాత్మ్యంను తెనాలి రామకృష్ణుడు ఎవరికి అంకితం ఇచ్చాడు?

జ. విరూరి వేదాద్రి

378. పాండురంగ మహాత్మ్యం ఎవరిస్తుతితో ప్రారంభమైంది?

జ. కృష్ణుడు

379. పాండురంగ మహాత్మ్యంలో ఎన్ని ఆశ్వాసములు ఉన్నాయి?

జ. ఐదు

380. పుండరీక క్షేత్రం ఏ నదీ తీరంలో ఉంది?

జ. భైమి

381. పాండురంగని ప్రసక్తి ఏ పురాణంలో కనిపిస్తుంది?

జ. పద్మపురాణం

382. అగస్త్యునికి పుండరీక క్షేత్రం గురించి చెప్పినవారు?

జ. ఈశ్వరుడు

383. నిగమశర్మోపాఖ్యానము ఏ రచనలో ఉంది?

జ. పాండురంగ మహాత్మ్యం

384. శృంగార నైషధం, ఆముక్త మాల్యద, పాండురంగ మహాత్మ్యం, భీమఖండంల్లో ఆంధ్ర పంచకావ్యాల్లో లేనిది?

జ. భీమఖండం

385. పాండురంగ మహాత్మ్యం ప్రారంభంలో ఏ నగర వర్ణన ఉంది?

జ. కాశీపురం

386. ఘటికాచలం లోని దైవం ?

జ. యోగ లక్ష్మీనృసింహస్వామి

387. తెనాలి రామకృష్ణుని రచనలుగా భావిస్తున్నవి?

జ. లింగపురాణం, ఆది పురాణం, ప్రతిపద్యశిరఃకంపం

388. పింగళి సూరన తాను గరుడపురాణం రచించానని ఏ కావ్య అవతారికలో చెప్పుకున్నాడు?

జ. ప్రభావతీ ప్రద్యుమ్నం

389. పింగళి సూరన రచనలు?

జ. ప్రభావతీ ప్రద్యుమ్నం, రాఘవపాండవీయం, కళాపూర్ణోదయం

390. పింగళి సూరన రచించిన ద్వ్యర్థి కావ్యం ?

జ. రాఘవ పాండవీయం

391. పింగళి సూరన రాఘవపాండవీయం ఎవరికి అంకితమిచ్చాడు?

జ. విరూపాక్ష స్వామికి

392. తెలుగులో లభ్యమవుతున్న తొలి ద్వ్యర్థి కావ్యం ?

జ. రాఘవ పాండవీయం

393. పింగళి సూరన రచించిన అద్భుత కల్పనాకథగల మహాప్రబంధం?

జ. కళాపూర్ణోదయం

394. పింగళి సూరన కళాపూర్ణోదయం ఎన్ని ఆశ్వాసముల ప్రబంధం?

జ. ఎనిమిది

395. కళాపూర్ణోదయంను పింగళి సూరన ఎవరికి అంకితం ఇచ్చాడు?

జ. నంద్యాల కృష్ణరాజుకు

396. కేవల కల్పనా కథలు కృత్రిమ రత్నములని వసు చరిత్ర పీఠికలో నిరసించింది?

జ. రామరాజభూషణుడు

397. పింగళి సూరన కళాపూర్ణోదయానికి భావప్రకాశిక అనే పేరుతో వ్యాఖ్యానం రాసింది?

జ. మల్లాది సూర్యనారాయణ

398. నారదుని శిష్యుడు?

జ. మణికంధరుడు

399. పింగళి సూరన రచనల్లో చివరి రచన?

జ. ప్రభావతీ ప్రద్యుమ్నం

400. పింగళి సూరన ప్రభావతీ ప్రద్యుమ్నం ఎన్ని ఆశ్వాసాల మూల ప్రబంధం?

జ. ఐదు

401. పింగళి సూరన ప్రభావతీ ప్రద్యుమ్నమును ఎవరికి అంకితమిచ్చాడు?

జ. తండ్రి అమరామాత్యునకు

402. రామరాజభూషణుని అసలు పేరు?

జ. మూర్తి

403. సంగీత రహస్య కళానిధి అనే బిరుదు ఉన్న కవి?

జ. రామరాజభూషణుడు

404. రామరాజభూషణుడి రచన?

జ. హరిశ్చంద్రనలోపాఖ్యానం, వసు చరిత్ర, నరసభూపాలీయం

405. భట్టుమూర్తి ఎవరి ఆస్థానమునకు భూషణము వంటివాడు?

జ. అళియరామరాజు

406. భట్టుమూర్తి ఏ రచనలో తన గురించి తాను చెప్పుకున్నాడు?

జ. నరసభూపాలీయం

407. నరసభూపాలీయానికి మరోపేరు?

జ. కావ్యాలంకార సంగ్రహం

408. నరసభూపాలీయం ఏ ప్రక్రియకు చెందిన రచన?

జ. అలంకార శాస్త్రం

409. భట్టుమూర్తి కావ్యాలంకార సంగ్రహం ఎన్ని ఆశ్వాసముల గ్రంథం?

జ. ఐదు

410. కావ్యాలంకార సంగ్రహము ఎవరికి అంకితమిచ్చింది?

జ. ఓబయ నరసరాజు

411. సంస్కృతంలో ప్రతాపరుద్రయశోభూషణముని రచించింది?

జ. విద్యానాథుడు

412. గిరికావసువుల వివాహకథతో భట్టుమూర్తి రచించిన ప్రబంధం?

జ. వసు చరిత్ర

413. భట్టుమూర్తి వసు చరిత్ర ఎవరికి అంకితమిచ్చాడు?

జ. తిరుమల దేవరాయలు

414. ఆంధ్ర పంచకావాల్యల్లో ఒకటిగా పేర్కొనబడుచున్న భట్టుమూర్తి రచన?

జ. వసు చరిత్ర

415. శుక్తిమతీ, కోలాహలుల కుమార్తె ?

జ. గిరిక

416. అల్లసాని పెద్దన అటు ఇటు ఏడ్చెను,ముక్కుతిమ్మన ముద్దు ముద్దుగా ఏడ్చెను, భట్టుమూర్తి బావురుమని ఏడ్చెనని పరిహాసంగా చెప్పింది?

జ. తెనాలిరామకృష్ణుడు

417. భట్టు మూర్తి హరిశ్చంద్రనలోపాఖ్యానం ఏవిధమైన రచన?

జ. ద్వ్యర్థికావ్యం

418. రామరాజభూషణుడు మొదట ఎవరి భక్తుడు?

జ. హనుమంతుని

419. రామరాజభూషణుని హరిశ్చంద్రనలోపాఖ్యానము ఎవరికి అంకితం?

జ. శ్రీరామునకు

420. సంస్కృతంలో ద్వ్యర్థికావ్యములు ఏశతాబ్దంలో ప్రారంభమైనవి?

జ. 6వ శతాబ్దం

421. పార్వతీ రుక్మిణీయం అనే సంస్కృత ద్వ్యర్థి కావ్యరచయిత ?

జ. విద్యామాధవికవి

422. బుక్కపట్టణం వెంకటాచార్యుడు రచించిన ద్వ్యర్థి కావ్యం ?

జ. అచలాత్మజా పరిణయం

423. పిండిప్రోలు లక్ష్మణకవి రచించిన ద్వ్యర్థి కావ్యం ?

జ. లంకావిజయం

424. విరూపాక్షుడు రచించిన సంస్కృత నాటకం ?

జ. నారయణీ విలాసం, ఉన్మత్త రాఘవం

425. తళువ నరసనాయకునికి నంది మల్లయ, ఘంట సింగనలు అంకితమిచ్చిన రచన?

జ. వరాహ పురాణం

426. అచ్యుత దేవరాయల జీవితవిశేషాలని తెలిపే వరదాంబికాపరిణయం అనే కావ్యాన్ని రచించింది?

జ. తిరుమలాంబ

427. తళ్లికోట యుద్ధంలో మరణించిన విజయనగర రాజు?

జ. అళియ రామరాజు

428. విజయనగర సామ్రాజ్యవైభవమును వివరించిన ఇటలీ దేశస్థుడు?

జ. నికోలోకాంటి

429. రాజశేఖర చరిత్ర అనే ప్రబంధాన్ని రచించిన కవి?

జ. మాదయగారి మల్లన

430. రాజశేఖర చరిత్రను మాదయగారి మల్లన ఎవరికి అంకితమిచ్చాడు?

జ. నాదెండ్ల అప్పామాత్యుడు

431. రాజశేఖర చరిత్ర ఎన్ని ఆశ్వాసముల ప్రబంధం?

జ. మూడు

432. అఘోర శివాచార్యులకు శిష్యులు?

జ. నంది తిమ్మన, నంది మల్లయ, మాదయగారి మల్లన

433. మధురావిజయం అనే కావ్యాన్ని రాసిన కవయిత్రి?

జ. గంగాదేవి

434. వెంకట విలాసం అనే సభామంటపాన్ని నిర్మించింది ?

జ. అచ్యుతరాయలు

435. రాధామాధవ బిరుదాంకితులైన కవి ?

జ. చింతపూడి ఎల్లనార్యుడు

436. చింతలపూడి ఎల్లనార్యుని రచనలు?

జ. రాధామధవం, తారకబ్రహ్మరాజీయం, విష్ణు మాయానాటకం

437. చింతలపూడి ఎల్లనార్యుడు ఎవరి భక్తుడు?

జ. మదన గోపాలుడు

438. చింతలపూడి ఎల్లనార్యుడు తన ఏరచనని మదనగోపాలునికి అంకితమిచ్చాడు?

జ. రాధామాధవం, విష్ణుమాయానాటకం

439. చింతలపూడి ఎల్లనార్యుని తారక బ్రహ్మరాజీయం ఎవరికి అంకితం?

జ. శ్రీరామునకు

440. రాధామాధవం ఎన్ని ఆశ్వాసాల ప్రబంధం?

జ. ఐదు

441. బ్రహ్మ వైవర్తపురాణాన్ని ఆంధ్రీకరించిన కవి ?

జ. గోపీనాథ వేంకటకవి

442. అయ్యలరాజురామభద్రుని రచన ?

జ. రామాభ్యుదయం

443. రామాభ్యుదయం ఎన్ని ఆశ్వాసాల ప్రబంధం ?

జ. ఎనిమిది

444. అయ్యలరాజు రామభద్రుని రామాభ్యుదయం ఎవరికి అంకితం ఇచ్చాడు ?

జ. గోబ్బూరి నరసరాజు

445. కృష్ణార్జున సంవాదం అనే ద్విపద కావ్యరచయిత ?

జ. నాదెండ్ల గోపన్న

446. ప్రథమాంధ్ర సంగ్రహ రామాయణ కర్త ?

జ. ఆతుకూరి మొల్ల

447. గోపవరపు శ్రీ కంఠ మల్లేశ్వరుని వరప్రసాదం వల్ల కవిత్వసంపద లభించిందని చెప్పుకున్న కవయిత్రి?

జ. ఆతుకూరి మొల్ల

448. రామాయణంలోని భాగాలకు ఏమని పేరు?

జ. కాండలు

449. మొల్ల రామాయణం ఎన్ని కాండల పద్య కావ్యం?

జ. ఆరు

450. మొల్ల రామాయణం ఎవరికి అంకితం ?

జ. శ్రీరామునికి

451. మొల్ల ప్రశంస కలిగిన ప్రతాప చరిత్ర రచయిత ?

జ. ఏకామ్రనాథుడు

452. 'చెప్పుమని రామ చంద్రుడు సెప్పించిన పలుకు మీద జెప్పెద' అని చెప్పిన కవయిత్రి?

జ. మొల్ల

453. 'సుడిగొని రామపాదములు సోకిన ధూళి వహించి'అనే పద్యాన్ని మొల్ల ఎక్కడినుంచి గ్రహించింది?

జ. సంస్కృత ఆధ్యాత్మ రామాయణం

454. 'తపతీ సంవరణోపాఖ్యాన'మనే శృంగార ప్రబంధాన్ని రచించిన కవి?

జ. అద్దంకి గంగాధరుడు

455. తపతీసంవరణోపాఖ్యానం ఎవరికి అంకితం?

జ. ఇబ్రహీం కుతుబ్‌షా

456. ఇబ్రహీం కుతుబ్‌షా మరో పేరు ?

జ. మల్కిభ రాముడు

457. తపతీ సంవరణోపాఖ్యానం భారతంలోని ఏ పర్వంలో ఉంది ?

జ. ఆది పర్వము

458. తొలి తెలుగు అచ్చ తెనుగు కావ్యం ?

జ. యయాతి చరిత్ర

459. యయాతి చరిత్ర అనే కావ్యరచయిత ?

జ. పొన్నికంటి తెలగన

460. పొన్నికంటి తెలగన యయాతి చరిత్ర ఎవరికి అంకితం?

జ. అమీన్‌ఖాను

461. తెలగన ఏ పదానికి బదులుగా 'కడుపు బంగారు బొక్కసము చేసిన మేటి' అని వాడాడు?

జ. హిరణ్య గర్భుడు

462. కూచిమంచి తిమ్మకవి రచించిన అచ్చతెలుగు రచన ?

జ. నీలా సుందరి పరిణయం, అచ్చతెలుగు రామాయణం

463. 'శుద్ధాంధ్ర రామాయణం' అచ్చ తెలుగు కావ్య రచయిత ?

జ. అడిదం బాల భాస్కరకవి

464. కందుకూరి వీరేశలింగంగారి అచ్చతెలుగు కావ్యం ?

జ. శుద్ధాంధ్ర భారత సంగ్రహం, శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచన నైషధం, రసిక జన మనో రంజనం

465. పైడిపాటి లక్ష్మణకవి రచించిన అచ్చతెలుగు వ్యాకరణ గ్రంథం ?

జ. ఆంధ్రనామ సంగ్రహం, ఆంధ్రభాషా రత్నాకరం

466. ఆంధ్రనామశేషం అనే అచ్చతెనుగు వ్యాకరణ గ్రంథాన్ని రాసినవారు?

జ. ఆడిదం సూరకవి

467. సాంబ నిఘంటువును రచించినవారు?

జ. కస్తూరి రంగకవి

468. గణపవరపు వేంకటకవి రచించిన అచ్చతెనుగు వ్యాకరణ గ్రంథం?

జ. వేంకటేశాంధ్రం

469. కందుకూరి రుద్రకవి రచనలు?

జ. సుగ్రీవ విజయం, నిరంకుశోపాఖ్యానం, జనార్ధనాష్టకం

470. కందుకూరి రుద్రకవి తనకు ఎవరి వరప్రసాదం వల్ల కవిత్వమబ్బిందని చెప్పుకున్నాడు?

జ. కాళికాదేవి

471. కందుకూరి రుద్రకవికి ప్రకాశం జిల్లాలోని ఏ గ్రామాన్ని ఇబ్రహీంకుతుబ్‌షా దానముగా ఇచ్చాడు?

జ. చింతలపాలెం

472. 'సుగ్రీవ విజయం' ఏ విధమైన రచన?

జ. యక్ష గానం

473. లభ్యమైన 'యక్షగానము'లలో మొదటిది ?

జ. సుగ్రీవ విజయం

474. 'సుగ్రీవ విజయం' ఎవరికి అంకితం?

జ. కందుకూరి జనార్ధనదేవునికి

475. కందుకూరి రుద్రకవి తన ఏ రచనను 'కరుణభాసురయక్షగానప్రబంధ' మని పేర్కొన్నాడు?

జ. సుగ్రీవ విజయం

476. కందుకూరి రుద్రకవి 'నిరంకుశోపాఖ్యానము' ఎన్ని ఆశ్వాసముల ప్రబంధం?

జ. నాలుగు

477. 'నిరంకుశోపాఖ్యానము' ఎవరికి అంకితమిచ్చాడు?

జ. సోమేశ్వరునకు

478. నిరంకుశోపాఖ్యాన కథ ఏ కథను పోలి ఉంటుంది?

జ. నిగమశర్మ కథ

479. తెలుగులో అష్టక వాఙ్మయంలో అద్వితీయమైన మొదటి రచన ?

జ. జనార్ధనాష్టకం

480. రుద్రకవి జనార్ధనాష్టకాన్ని ఎవరికి అంకితమిచ్చాడు?

జ. జనార్ధనస్వామికి

481. మత్తకోకిల వృత్తలక్షణం ఉన్న మాత్రా ఛందస్సులో రచించిన రచన ?

జ. జనార్ధనాష్టకం

482. 'విప్రనారాయణ చరిత్ర' అనే ఐదు ఆశ్వాసముల ప్రబంధ రచయిత?

జ. చదలవాడ మల్లన

483. విప్రనారాయణ కథను 'వైజయంతీ విలాసం' అనే పేరుతో ప్రబంధంగా రచించిన కవి ?

జ. సారంగు తమ్మయ్య

484. కామినేని మల్లారెడ్డి రచనలు ?

జ. షట్చక్రవర్తి చరిత్రం, శివధర్మోత్తరం, పద్మపురాణం

485. చిత్రభారతం అనే ప్రబంధాన్ని రచించింది ?

జ. చరిగొండ ధర్మన్న

486. చిత్రభారత కథకు మూలమైన పురాణం?

జ. బ్రహ్మాండ పురాణం

487. 'సిద్ధేశ్వర చరిత్ర' అనే చారిత్రక గ్రంథాన్ని ద్విపదిలో రాసిన కవి ?

జ. కాసె సర్వప్ప

488. విశ్వనాథనాయకుని స్థానాపతి రచనగా భావిస్తున్న రచన ?

జ. రాయ వాచకం

489. 'పితృవియోగవేదన' పాఠ్యాంశం శృంగార శాకుంతలంలోని ఏ ఆశ్వాసం నుంచి గ్రహించింది?

జ. చతుర్థ అశ్వాసం

490. పుష్పంలా పరిమళించే శరీరం కలిగింది?

జ. శకుంతల

491. 'పారిజాతాపహరణం' పాఠ్యాంశం ఏ ఆశ్వాసం నుంచి గ్రహించింది?

జ. చతుర్థ అశ్వాసం

492. దేవేంద్రుని వనం పేరు?

జ. నందనవనం

493. 'ప్రవరుని స్వగతం' పాఠ్యభాగం మనుచరిత్రలోని ఏ ఆశ్వాసం నుంచి గ్రహించింది?

జ. ద్వితీయం

494. హిమాలయ పర్వత మహిమను వర్ణించడం ఎవరికి సాధ్యంకాదని పెద్దన చెప్పాడు?

జ. బ్రహ్మకు

495. అరుణాస్పద పట్టణంలో నివసించేది?

జ. ప్రవరుడు

496. ప్రకృష్టమైన బంధం ఉన్న ప్రక్రియను ఏమంటారు?

జ. ప్రబంధం

497. కృష్ణదేవరాయల ఆస్థానంలోని ప్రబంధకవుల కాలం?

జ. 16వ శతాబ్దం

498. మేనకా విశ్వామిత్రుల కుమార్తె ?

జ. శకుంతల

499. 'తందనాన' లయలో ఉన్న పాఠ్యాంశం ?

జ. పరబ్రహ్మ

500. రఘునాథ నాయకుని రాజధాని ?

జ. తంజావూరు